తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
పేజీలు : 08
బుధవారం
26 మార్చి 2025

# ఇంపాక్ట్ వనపర్తి జిల్లా ఇన్చార్జిగా వీపనగండ్ల గ్రామవాసి దీపిక

**ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండర్ గంప నాగేశ్వరరావు చేత మోటివేషన్ ట్రైనర్ గా సర్టిఫికెట్ అందుకున్న దీపిక**



**వీపనగండ్ల,మార్చి 26 (జనం సాక్షి) :** వీపనగండ్ల గ్రామానికి చెందిన దీపిక ఇంపాక్ట్ సంస్థ చైర్మన్, ప్రేరకుడు గంప నాగేశ్వరరావు నుండి వనపర్తి జిల్లా ఇంపాక్ట్ ఇన్చార్జిగా నియామక పత్రం అందుకున్నారు. హైదరాబాదులో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న ప్రేరణ వాక్చాతుర్యం శిక్షణ తరగతులకు వీపనగండ్ల మండల కేంద్రం నుండి హాజరైన దీపిక తన ప్రతిభను కనబరిచి ప్రథమ బహుమతి అందుకున్నారు. ప్రేరణ తరగతులలో ప్రతిభ కనబరిచిన దీపికను ప్రశంసా పత్రంతో అభినందిస్తూ వనపర్తి జిల్లా ఇంపాక్ట్ ఇన్చార్జిగా గంప నాగేశ్వరరావు నియమించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ ప్రముఖ సినిమా నటుడు ప్రదీప్ కుమార్, నాగేశ్వరరావు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.విద్యార్థులు,యువతి యువకులలో ఉండే సృజనాత్మకత ప్రేరణ తరగతులు నిర్వహించి ప్రతిభను బయటకు తీస్తానని అన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, ఈవిటీజింగ్, డ్రగ్స్, బాల్య వివాహాల వంటి అసాంఘిక కార్యక్రమాల గురించి అవగాహన కల్పిస్తానని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించి వారి భవిష్యత్తును మార్చడానికి నా వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు.

# సహకార సంఘాలు మహిళా సాధికారతకు దోహదపడతాయి

**జిల్లా మత్స్యశాఖ అధికారిని రాధా రోహిణి**
**మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు**



**జడ్చర్ల, మార్చి 25 (జనం సాక్షి):** మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు మహిళల సాధికారతకు దోహద పడుతాయని జిల్లా మత్స్య శాఖ అధికారిని డి. రాధా రోహిణి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో నూతన మహిళ మత్స్య సహకార సంఘాన్ని ఏర్పాటు చేశారు. మహిళ మత్స్య సహకార సంఘం కావేరమ్మపేటను ధ్రువీకరిస్తూ మంగళవారం జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో జిల్లా మత్స్య శాఖ అధికారిని డి. రాధా రోహిణి బైలా కాపీని సంఘ సభ్యులకు అందజేశారు. మహిళా సహకార సంఘం అధ్యక్షురాలుగా గిరమోని పార్వతమ్మ, సభ్యులుగా గోనెల సుజాత, గోనెల కృష్ణవేణి, గోనెల మంజుల, గోనెల జయమ్మ, గోనెల సంగీత తదితరులు ఎన్నికయ్యారు. నూతన మహిళ సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి ఉత్తర్వులు అందించడంతో జిల్లా మత్సశాఖ అధికారిని రాధా రోహిణిని నూతన సంఘ సభ్యులు శాలువాతో సన్మానించి, మిఠాయిని తినిపించారు. ఈ సందర్భంగా రాధా రోహిణి మాట్లాడుతూ మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఏర్పాటు చేయడం ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా ఎదగడానికి, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందడానికి తోడ్పాటు అవుతుందని, మహిళ సహకార సంఘాలు మత్సకారుల ఆర్థిక స్థితిని మెరుగు పరుస్తాయన్నారు. 18 పై సంవత్సరాలు పైబడిన మహిళ మత్సకారులు తమ యొక్క పేర్లను సంఘములో నమోదు చేసుకుని ప్రభుత్వం ద్వారా వచ్చే పథకముల



# ఆసుపత్రిలో శిశువు మృతి

**వైద్యుల నిర్లక్ష్యమేనంటు కుటుంబ సభ్యుల ఆందోళన**



**సదాశివపేట మార్చి 25(జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పసికందు మృతి చెందింది. దీంతో కుటుంబ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా శంబిపూర్ గ్రామానికి చెందిన నిషా బేగం భర్త సల్మాన్, తల్లిగారి ఊరైన సదాశివపేట పట్టణంలో కాన్పు కోసం ఆదివారం ప్రభుత్వాసుపత్రిలో చేరింది. సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు డెలివరీ చేశారు. ఆమె మగ శిశువుకు జన్మనివ్వగా, బాబుకు ఉన్నటువంటి ఆరోగ్య పరిస్థితులు విషమించినట్టు తమకు ముందుగా తెలియపరచలేదని, సాయంత్రం ఐదున్నర గంటలకు సంగారెడ్డి జిల్లా ఆస్పత్రికి తీసుకొని వెళ్లగా అక్కడ డాక్టర్ చూసి బాబు మృతి చెందినట్లు తెలిపారు. ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం పసికందు మృతి చెందినట్లు ఆరోపిస్తూ మహిళా కుటుంబ సభ్యులు నిరసనకు దిగారు.



# కలెక్టరేట్‌లో ఇఫ్తార్ విందు

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 25( జనం సాక్షి) :** సంగారెడ్డి కలెక్టరేట్‌లో తెలంగాణ తహసిల్దార్ అసోసియేషన్, తెలంగాణ రెవిన్యూ సర్వీసెస్ అధికారుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు అల్లా దయతో అందరు సుఖశాంతులతో,సహోదర భావం తో మెలగాలని ఆకాక్షించారు. ఇఫ్తార్ విందు తో ఉద్యోగుల్లో స్నేహభావం పొందుతుందన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు. అల్లా కృప అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టి జి టి ఏ అధ్యక్షురాలు షేక్ హసీనా,జనరల్ సెక్రటరీ నజీమ్ ఖాన్, టిజిఆర్ ఎస్ ఏ స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ బి.హేమంత్, కలెక్టరేట్ ఏ.ఓ. పరమేష్ ,అందోల్ తహసీల్దార్ విష్ణుసాగర్, జిల్లా అధ్యక్షులు మగ్రి ప్రదీప్, జనరల్ సెక్రటరీ ప్రవీణ్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.



# కంకర రోడ్డుతో ప్రయాణికులు అవస్థలు

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**



**కొండాపూర్ మార్చ్: 25 ( జనం సాక్షి) :** స్వాతంత్రం వచ్చి సంవత్సరాలు గడుస్తున్నా.. నేటికీ మండలంలో సరైన రవాణా సౌకర్యం లేదు. పల్లెల్లోనే స్వరాజ్యం ఉండాలని గొప్ప గొప్ప నేతలు కలలు కన్నప్పటికీ అవి కలలుగానే నిలిచిపోయాయి.కంప్యూటర్ యుగంలో మనిషి పోటీపడి మేధాశక్తిని పెంపొంది అంతరిక్షంలో అడుగుపెడుతున్న... గ్రామీణ ప్రాంతలో ఈరోజుకు సరైన రవాణా సౌకర్యం లేక మండల పరిధిలోమందాపూర్ నుండి గోలపల్లి వరకు ప్రధాన రహదారి గుంతలు పడి,కంకర తేలి ప్రయాణికులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారి గుండా నిత్యం పరిశ్రమలకు వెళ్లే కార్మికులు రాత్రింబవళ్లు ప్రయాణిస్తుంటారు.రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న.. జిల్లా అధికారి యంత్రాంగం.. కలెక్టర్ తో సహా వివిధ శాఖల తనిఖీల పేరు మీద పలుసార్లు వస్తూనే ఉంటారు. మండలంలో ప్రయాణించిన లాభం లేకపోయింది.నూతన రోడ్డు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత : వీరు మల్లేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి) :** నీటి సంరక్షణ ప్రతి ఒక్కటి బాధ్యత అని వాక్ ఫర్ వాటర్ వాలంటీర్ వీరుమల్లేష్ అన్నారు. వాతావరణ పరిస్థితుల్లో మార్పులు, గ్లోబల్ వార్మింగ్, పారిశ్రామికరణ జనాభా పెరుగుదల వంటి సవాళ్లతో నీటి వినియోగం పెరగడం నీటి సంరక్షణలో బాధ్యత లేకపోవడం వల్ల భవిష్యత్ తరాలకు నీరు అందరి ద్రాక్షగా మిగిలే అవకాశం ఉంది అని అన్నారు.ఇలాంటి పరిస్థితు ల్లో సమాజంలోని ప్రతి ఒక్కరు విజ్ఞతతో నీటిపై అవగాహనను పెంచుకోవా లని సదుద్దేశంతో మంగళ వారం ఈ నీటి ప్రతిజ్ఞ అనేది చేయించడం జరిగిందన్నారు.ఇప్పటికే చాలావరకు జిల్లాలో ని పాఠశాలల్లో వరల్డ్ వాటర్ డే సందర్భంగా నేటి ప్రతిజ్ఞ చేయించడం జరిగిందనీ తెలిపారు. అదేవిధంగా వారంరోజుల పాటు జరిగే ప్రతిజ్ఞ కార్యక్రమం లో బాగం గా భాగంగా జిల్లా విద్యాధికారి గోవిందరాజులు నీటి ప్రతిజ్ఞను చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రస్తుత పరిస్థితుల్లో చేయడం చాలా అవసరమని ,అందులో విద్యార్థులు భవిష్యత్



తరాలుగా ఉంటారు కాబట్టి వారిలో నీటికి సంబంధించి లభ్యత ,వినియోగం ,సంరక్షణ అనే విషయాలపై ఉపాధ్యాయులంతా కూడా తమ తమ పాఠశాలలో అవగాహన పెంచితే నీటి సంరక్షణలో బాధ్యతగా ఉంటారని ఆశిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమిక్ మానికరింగ్ అధికారి విద్యాసాగర్ సీఎంఓ రాజేంద్ర కుమార్ ఎస్ ఓ నాగార్జున, ఉపాధ్యాయులు శేఖర్ భాస్కర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి దిశగా పరుగులు

### రుణాల వసూళ్ళలో జిల్లాలోనే అగ్రగామి

### నాగవరం సింగిల్ విండో చైర్మెన్ మధుసూదన్ రెడ్డి

**వనపర్తి, మార్చి 25 (జనంసాక్షి) :** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంపూర్ణ సహకారంతో సింగిల్ విండోను అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నామని నాగవరం విండో చైర్మెన్ మధుసూదన్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం ఆ సంఘం మహాజన సభ జరిగింది. సుమారు 250 మంది సింగిల్ విండోలో సభ్యత్వం కలిగిన రైతులు ఈ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. మహాజన సభకు అధ్యక్షత వహించిన మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన రూ 2లక్షల రుణమాఫీతో సింగిల్ విండోలకు ఆర్థిక జవసత్వాలు కలిగాయని అన్నారు. ఏళ్ళ తరబడి నిలిచి పోయిన బకాయిలన్నీ వసూలయ్యాయని దీంతో నాగవరం సింగిల్ విండోను ఉమ్మడి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపామని అన్నారు. రుణమాఫీ అయిన రైతులకు తిరిగి అప్పులు ఇచ్చామని అన్నారు. రైతపక్షపాతిగా మారిన కాంగ్రెస్ సర్కార్ పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తితో ఉన్నారని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మున్ముందు మరింత అభివృద్ధిని సాధిస్తామని సింగిల్ విండో చైర్మెన్ ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణ సిబ్బంది గోవిందు రమ దేవి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జడ్చర్ల మార్చి 25 (జనం సాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీల కోసం తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినిగం చేసుకోవాలని జడ్చర్ల ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎంపీడీవో విజయ్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ కమ్యూనిటీ లబ్ధిదారుల కోసం రాజీవ్ యువ వికాస పథకం ఆన్ లైన్ లో ఏప్రిల్ 5వ తేదీ వరకు నమోదు చేసుకొని, ఆన్ లైన్ లో నమోదు చేసిన ఫారాలను సంబంధిత పత్రాలను జతపరిచి మండల పరిషత్ కార్యాలయాల్లో సమర్పించాలని, మరింత వివరాల కొరకు మండల పరిషత్ కార్యాలయ హెల్ప్ డెక్స్ ను సంప్రదించాలని సూచించారు.




## ప్రతిభ కనబరిచిన విద్యార్థికి సన్మానం

### ఉప్పునుంతల ఆర్యవైశ్య సంఘం




**ఉప్పునుంతల జనం సాక్షి :** మండల కేంద్రమైన వాస్తవ్యులైన పాపి శెట్టి మధు, కల్పన కుమారుడు స్థానిక మైల్ స్టోన్ స్కూల్, ఉప్పునుంతల లో ఏడవ తరగతి చదువుతున్నాడు ఇటీవల ఈ విద్యార్థి సోలార్ ద్వారా సైకిల్ పై ప్రయాణం ఏ విధంగా చేయాలో కనిపెట్టినందుకు ఉప్పునుంతల ఆర్యవైశ్య సంఘం సభ్యులు స్పందించి, శాలువాతో సత్కరించి, బహుమతి ప్రధానం చేయడం జరిగింది సంఘం నాయకులు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో సోలార్ సైకిల్ కనిపెట్టే ఆలోచన రావడం చాలా గొప్ప విషయమని ఈ విద్యార్థిని ఆర్య సంఘం సభ్యులు కొనియాడారు ప్రతిభగల విద్యార్థులను సంఘం తరపున ఎప్పటికీ ప్రోత్సహిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉన్నికృష్ణన్, యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, మరియు ఆర్యవైశ్య సంఘం సభ్యులు దాచేపల్లి సాయిరాం, పాప్ శెట్టి గుణసుందరమ్మ, బాలచంద్రయ్య ,పాప్ శెట్టి మధు, కల్పన పాపిశెట్టి కిషన్,బంధం మనోహర్, కర్ణాకర్, బంధం బాలకృష్ణ, బిళ్ళ కంటి రవి, దొంతు కుమార, తదితరులు పాల్గొన్నారు

## షహీద్ దివస్ కు అనూహ్య స్పందన

### 1052 రక్త యూనిట్ల సేకరణ

### రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్



**జడ్చర్ల, మార్చి 25 (జనం సాక్షి):** స్వాతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ గురు, సుక్దేవ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని నేషనల్ యూత్ ప్రాజెక్ట్, నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్టు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మహబూబ్ నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 16 నుంచి 23 వ తేదీ వరకు నిర్వహించిన రక్త దాన శిబిరాలకు అనూహ్య స్పందన లభించిందని రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ డాక్టర్ అంబటి నటరాజ్ వెల్లడించారు. మంగళవారం లయన్ నటరాజ్ పత్రికా ప్రకటన ద్వారా తెలుపుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాతో పాటు హైదరాబాద్ లో నిర్వహించిన రక్తదాన శిబిరాలలో 1052 మంది రక్త దానం చేశారని తెలిపారు. నేషనల్ యూత్ ప్రాజెక్ట్, నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్టు జిల్లా ఇంచార్జ్ యాదవ రాజు పర్యవేక్షణలో 8 రోజుల పాటు విస్తృత స్థాయిలో నిర్వహించిన రక్త దాన శిబిరాల్లో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్త దానం చేశారని తెలిపారు. షహిద్ దివస్ లో భాగంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో నారాయణ పేట రెడ్ క్రాస్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి సౌబగ్యలక్ష్మి, డాక్టర్ శ్రీరామ్, రెడ్ క్రాస్ రాష్ట్ర , జిల్లా యంసి మెంబర్ లు లయన్ ఆత్మారం, బాబుల్ రెడ్డి లు పాల్గొన్నారు.

## సదాశివపేటలో మూడు రోజుల పాటు తాగునీటి సరఫరా బంద్

### మున్సిపల్ కమిషనర్ ఉమా



**సదాశివపేట మార్చి 25(జనం సాక్షి) :** సదాశివాపేట పట్టణంలో ఈనెల 25 నుంచి 28 వరకు తాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఉమా మంగళవారం తెలిపారు. పైపు లైనుల లీకేజీ కారణంగా మరమ్మత్తుల కోసం నీటి సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి నీటిని ఆదా చేసుకోవాలని, తమకు సహకరించాలని కోరారు.వార్డులలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తామని తెలిపారు.

## చెరువులో వేస్తున్న బోరును అడ్డుకున్న కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి



**జడ్చర్ల, మార్చి 25 (జనం సాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు పరిధిలో ఉన్న ఊరకుంట చెరువులో మంగళవారం కొందరు వ్యక్తులు అక్రమంగా వేస్తున్న బోరు డ్రిల్లింగ్ సమాచారాన్ని తెలుసుకున్న కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి బోర్ డ్రిల్లింగ్ వేస్తున్న ప్రాంతానికి చేరుకొని బోర్ డ్రిల్లింగ్ ను నిలిపి వేయించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ చెరువులను పరిరక్షించే బాధ్యత మనందరిపై ఉందని, అధికారులు కూడా పర్మిషన్లు ఇచ్చేటప్పుడు, ప్రొహిబిటెడ్ ఏరియాలను చెక్ చేసుకుని పర్మిషన్లు ఇవ్వాలని, ప్రభుత్వ ఆస్తులతో పాటు చెరువులను కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.

# వీవోఏల ముందస్తు అరెస్ట్



**రాజోలి, మార్చి 25 (జనంసాక్షి) :** అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్లకుండా గ్రామాల వీవోఏలను ముందస్తుగా రాజోలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐటీయూ పిలుపు మేరకు వీవోఏలు మంగళవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా రాజోలి మండలంలోని పలు గ్రామాల వీవోఏలను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. అనంతరం వీవోఏల మండల అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ..సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి, ఉద్యోగ భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీరిలో వీవోఏలు శేఖర్, కృష్ణయ్య, తిమ్మారాజు, రమేష్, సుధీర్, రజియా బేగం తదితరులు ఉన్నారు.

# బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలి



**మల్దకల్ మార్చి 25(జనంసాక్షి)** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ సంక్షేమం పైన మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ (ఎంసీపీసీ) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ షాహిదా బేగం మాట్లాడుతూ బాలలందరు ప్రశాంత వాతావరణంలో పెరగాలని,వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖల మండల అధికారులు,గ్రామస్థాయి అధికారుల సహకారంతో చర్యలు తీసుకోవాలన్నారు, బాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు మహిళా సమాఖ్య వారు అవగాహన కల్పించాలని సూచించారు. క్రమం తప్పకుండా పాఠశాల కు పిల్లలు హాజరు అయ్యేలా తల్లితండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. బాలలపై ఏవిధమైన వేధింపులు,అకృత్యాలు, హింస జరగకుండా ఉండటంతో పాటు పిల్లలంతా ఆనందంగా ఉండేలా మార్చడం ఈ కమిటీ బాధ్యత అని అన్నారు. బాల్య వివాహాలు,బాల కార్మికులు బాలల పై జరిగే శారీరక, మనషిక లైంగిక వేదింపుఇట్టి సమాచారాన్ని 1098 కాల్ చేసి సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ సురేష్, సీనియర్ అసిస్టెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి,ఐసీపీఎస్ ప్రకాష్, హెడ్ కానిస్టేబుల్ పురెంధర్, చైల్డ్ లైన్ నవీన్,టీచర్ బజారాన్న,మహిళా సంఘం అధ్యక్షులు సుజాత తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జాతర నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

## అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా అధ్యక్షులు యు మహేష్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రం అంబేద్కర్ కళాభవనం లో మంగళవారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళిత సంఘాల ఆధ్వర్యంలో మూడవ అంబేద్కర్ జాతర నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు గా యు మహేష్ , గౌరవ అధ్యక్షులుగా చిన్నయ్య భరత్ ఉపాధ్యక్షులు అజీజ్ గ్యాంగ్ హనుమంతు కళ్యాణ్ రాజ్ ,నర్సింలు పాత పల్లి,గడ్డం కృష్ణ,తిరుపతి యాదవ్ కార్యదర్శి బి రమేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ మాధవ్,రవికుమార్, కోశాధికారి చంటి, మహిళా విభాగం ఈశ్వరమ్మ అనిత, సోషల్ మీడియా వి భాగం,లింగం, సోఫీ తదితరులను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు



# సైబర్ నేరస్థుడికి సంవత్సరం జైలు శిక్ష

**ఉర్కొండ మార్చి 25 ( జనం సాక్షి ) :** సైబర్ నేరానికి పాల్పడ్డ వ్యక్తికి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష 2000 రూపాయలు జరిమానా విధించడం జరిగింది. వివరాల్లోకి వెళితే బీహార్ కు చెందిన సత్యేంద్ర రాయ్ సూర్యాలత కాటన్ మిల్ లో పనిచేస్తున్నాడు. అయితే 2023 సంవత్సరం నవంబర్ నెల 9వ తారీఖున నేవి అనే ఆప్ ద్వారా 125000/- రూపాయలు పోగొట్టుకున్నాడు. జార?ండ్ రాష్టానికి చెందిన యం.డి.అమిర్ అన్సారీఈ సైబర్ నేరానికి పాల్పడ్డాడు. అయితే ప్రస్తుత సీఐ నాగార్జున ఇన్వెస్టిగేషన్ చెసి నేరస్థునికి శిక్ష పడే విధంగా చేయడం జరిగింది. సాక్షాధరాలను పరిశీలించిన మీదట కల్వకుర్తి జూనియర్ సివిల్ జడ్జి కల్వకుర్ధి జె.కావ్య నేరస్థునికి ఒక సంవత్సరం పాటు జైలు శిక్ష మరియు 2000/- రూపాయల జరిమానా విధించినారు. కార్యక్రమంలో కల్వకుర్తి నాగార్జున, అప్పో మురళీ మోహన్, ఉర్కొండ ఎస్సై కృష్ణ దేవా, కోర్ట్ కానిస్టేబుల్ కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

# గుండెపోటుతో పంచాయతీ కార్యదర్శి మృతి



**మానవపాడు, మార్చి 25 (జనం సాక్షి ) :** జోగులాంబ గద్వాల జిల్లా, మానవపాడు మండల కేంద్రానికి చెందిన వెంకటేష్ నాయుడు పంచాయతీ కార్యదర్శి గ్రేడ్-1 సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. గత బిఆర్ఎస్ పరిపాలనలో జీ.ఓ 317 క్రింద నిజమాబాద్ జిల్లా ఇందులవాయి మండలంలో, గన్నారం గ్రామ పంచాయితీకి పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటుకు గురై మృతి చెందారు. అతనికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. తనదైన శైలిలో కొనసాగిన సెక్రటరీ పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ నాయుడు, ఇటిక్యాల మండలంలోని శాసనూల్, షేక్ పల్లి, పుటాన్ దొడ్డి, గ్రామంలో గతంలో పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ గ్రామస్తులతో మంచిగా మెలిగారు అని షేక్ పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి, అన్నారు. ఈ సందర్భంగా సమస్య ఉందని తన దగ్గరకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఒక అధికారిక సహాయం చేస్తూ.... ప్రజల్లో మండల పొందారు. సెక్రెటరీ మరణంతో ఆయా గ్రామాల్లోని గ్రామస్తులు జీర్ణించుకోలేక ఆవేదన చెందారు. ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమై విధులు నిర్వహించే వారని ఆయా గ్రామాల ప్రజలు గుర్తు చేసుకున్నారు.

# జీవనోపాధికి చేయూత



**అచ్చంపేట మార్చి25జనంసాక్షి:** గ్రామీణప్రాంతాల్లో నిరుపేద మ హిళలను గుర్తించి వారు ఆర్ధికంగా జీవనోపాధి పొందుటకు చే యుతను అందించనున్నాట్లు ఎస్బిఐ ఫౌండేషన్ ప్రతినిధి భాను తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని సింగారం గ్రా మంలో బస్టాండ్లో మహిళలతో కలిసి గ్రామసభను నిర్వహిం చి సంస్థ చేపట్టే కార్యక్రమాలపై అవగహాన కల్పించారు. పాడి పరి శ్రమ కు ప్రాధాన్యత కల్పించడంలో భాగంగా మండలంలో దతత్త తీసు కున్న 15 గ్రామాల్లో ఉచితంగా పశు అంబులెన్స్ ఏ ర్పాటు చేసి పశు డాక్టర్, టెక్నిషన్లను నియమించి చందాపూర్ సెంటర్గా త్వరలో అందుబాటులోకి తీసుకవస్తామన్నారు. గ్రామంలో 30మంది పేద మహిళలు కోళ్ళ పెంపకం, గొర్రెలు, మేకల లబ్దిదారులను ఎంపిక చేసి సబ్సిడిపై అందించి చేయుతను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీసీఐ పౌండేషన్ ప్రతినిధి లింగేశ్వర్, గ్రామ యువకులు జర్పుల రవీందర్, నీలం శేఖర్, గ్రామస్థులు, మహిళలు పాల్గోన్నారు.

# ఇసుక టిప్పర్ సీజ్



**కృష్ణ, మార్చి 25 (జనం సాక్షి):** కృష్ణ మండలం పరిధిలో టైరోడ్ వద్ద మంగళవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ ను పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు.కృష్ణ పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న యాదగిరి, స్టాఫ్ నైట్ పెట్రోలింగ్ చేయుచుండగా తెల్లవారు జామున ఐదు గంటల సమయంలో టైరోడ్ నుండి చేగుంట వైపు టిప్పర్ నెంబర్ కెఎ33బిటి7677 వెళుతుండగా అనుమానం వచ్చి ఆపి చూడగా ఆ టిప్పర్లో ఇసుక ఉన్నది. అనుమతి పత్రాలు అడగగా ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా గా తరలిస్తున్న విషయం తెలిసి టిప్పర్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకోవచ్చి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి విచారిస్తున్నట్టు కృష్ణ ఎస్ ఐ తెలిపారు.

# భక్తికి నిదర్శనం హనుమాన్ దీక్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిధి(జనం సాక్షి):** భక్తికి నిదర్శనం హనుమాన్ దీక్ష 41రోజులపాటు మాలదారణ చేసి శ్రీరామనవమి అనంతరం కిష్కింద ఆంజనేయ స్వామికి ఇరుముడి సమర్పించడం మానవ జన్మ కు సుకృతమని గురుస్వామి శరణప్ప చారి అన్నారు. మంగళవారం హనుమాన్ సాయి దేవాలయంలో 28మంది హనుమాన్ మాల దారణ చేపట్టారు. ఈసందర్భంగా కలశపూజ హనుమాన్ చాలిసా పారాయాణం భజన ప్రత్యేక పూజల తో పాటు మహా మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు.ఈకార్యక్రమంలో చింత శ్రీకాంత్ ప్రవీణ్ సచిన్ అఖిల్ నందు రాజా మధు గణేష్ విజయ్ అశోక్ శివ తేజ పాల్గొన్నారు.

# మల్దకల్ ఆణిముత్యం నంద కుమార్‌కు ఘనంగా సన్మానం



**మల్దకల్ మార్చి 25(జనంసాక్షి)** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రానికి చెందిన దామ వెంకటేశ్వర్లు,పద్మావతి ల కుమారుడు దామ నందకుమార్ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2,3,4 లలో అర్హత సాధించి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా నందకుమార్ ను, ఎన్నో శ్రమలకోర్చి తన కుమారుడిని ఉన్నత స్థాయి కి ఎదిగే వరకు కృషిచేసిన వెంకటేశ్వర్లుని పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ఇటువంటి విజయాలను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని,వారి తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఉన్నత స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని కోరారు.విద్యార్థులు,మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చెప్పినట్లు పాఠశాల స్థాయి నుంచే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాకారం చేసుకునేలా కృషిచేయాలని ఫలితం దానంతట అదే వస్తుందని నందకుమార్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు.ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల అంటూ ఏమీ తేడా లేకుండా విజయం వైపు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయినవిల్లి మండలంలో రీ సర్వేపై అవగాహన




**అంబేద్కర్ కోనసీమ జిల్లా (జనంసాక్షి) రవితేజ :** అయినవిల్లి మండలం చింతనలంక, పోతుకుర్రు గ్రామాలలో రీ సర్వే సంబంధించి తహశీల్దార్ నాగలక్ష్మమ్మ అధ్యక్షతన ర్యాలీ, గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. రైతులందరూ కార్యక్రమం వినియోగించుకోవలసిందిగా సూచనలు తెలియజేశారు. గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు,రైతులు రీ సర్వే డిటి, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

జనంసాక్షి



# బీరప్ప స్వామి జాతరలో మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**రాయికోడు, మార్చి 25 (జనం సాక్షి) :** మండల పరిధిలోని సింగితం గ్రామంలో గొల్ల కురుమల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీరప్ప స్వామి జాతర మహోత్సవ కార్యక్రమంలో సోమవారం రాత్రి అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కు గొల్ల కురుమలు గొంగడితో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు చేవెళ్ల విటల్, కురుమ సంఘం సీనియర్ నాయకులు పైతర సాయికుమార్, హోస్నాబాద్ మల్లేష్ యాదవ్, పి ఎ సి ఎస్ చైర్మన్ హన్మంతు, తాజా మాజీ ఎంపిటిసి నిరంజన్, విష్ణు వర్దన్ రెడ్డి, ఆర్ కిష్టయ్య టీచర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలను వర్కర్లను అరెస్టు చేయడం అన్యాయం



**ఝరాసంగం,మార్చి 25(జనం సాక్షి):** ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని న్యాయపరంగా నిరసన చేస్తున్న ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్టు చేయడం రాజ్యాంగ విరుద్ధమని సిఐటియు మండల కార్యదర్శి కే చంద్రన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు మండల ఆశా వర్కర్లతో నిరసన తెలిపారు. ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అందుకు అనుగుణంగా అసెంబ్లీలో చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత వంటి అంశాలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# అత్యధిక పాటతో సంత వేలం దక్కించుకున్న చందర్



**శివ్వంపేట జూన్ 25 జనంసాక్షి :** మండల పరిధిలోని గోమారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా వారంతపు సంత కొనసాగుతున్నది. అందులో భాగంగానే ఈ 2025-2026 సంవత్సరం కి గాను మంగళవారం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వారాంతపు సంత యొక్క బహిరంగ వేలం పాటను నిర్వహించగా గ్రామానికి చెందిన దొంతి చందర్ గౌడ్ అత్యధిక పాట 1,28 000 రూపాయల ఈ బహిరంగ వేలాన్ని దక్కించుకున్నాడు. వేలంపాటను గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీఓ కె. నాగేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తిరుపతి రెడ్డి, జీపీ కార్యదర్శి కృష్ణ, నర్సాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, నాయకులు నర్సింహా రెడ్డి, కాముని శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి,ఆంజనేయులు, నర్సింగ్, భాస్కర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగరాజు, మహేందర్ రెడ్డి, నర్సింహారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

## సిఐటియు మండల నాయకులు ఆశన్న, ఐద్వా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయి లీల



**వీపనగండ్ల, మార్చి 26 (జనం సాక్షి) :** ఆశా వర్కర్స్ యూనియన్ (సి.ఐ. టి యు) వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో నిన్న హైదరాబాదులో ఆశ వర్కర్ల సమస్యలపై ధర్నా చేస్తున్న సందర్భంగా అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసనగా వీపనగండ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయి లీల, సిఐటియు మండల నాయకులు ఆశన్న, ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు సుజాత గార్లు మాట్లాడుతూ ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాదులో శాంతియుతంగా ధర్నా చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీసు బలగాలతో అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికల కంటే ముందు ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తామని కనీస వేతనాలు ఇస్తామని వాగ్దానం చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన హామీలను అమలు చేయాలని అడుగుతే పోలీసులు పెట్టి అరెస్టు చేయడం సరైన పద్ధతి కాదని ఉద్యమం ఇంకా ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 21,000 రూపాయలు ఇవ్వాలని, ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు రాణి, పార్వతమ్మ, సునీత, వెంకటమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాయికోడు చౌరస్తాలో చలివేంద్రం ఏర్పాటు



**రాయికోడు, మార్చి 25, (జనం సాక్షి) :** మండల పరిధిలోని రాయికోడ్ చౌరస్తాలో శాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాయికోడు ఎస్ఐ నారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు సతీష్ కుమార్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండకాలం దృష్టిలో ఉంచుకొని శాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులకు వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర దేవాలయ కమిటీ డైరెక్టర్ ఉప్పరి విటల్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్, ఒగ్గు శ్రీనివాస్, ఒగ్గు వెంకటేశం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలి



**నార్సింగి (జనంసాక్షి) :** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో సోమవారం స్థానిక ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐపీఎల్ క్రికెట్ బెటింగ్ ల కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని క్రికెట్ బెట్టింగ్ చట్ట విరుద్ధమని ఇది ఆర్థికంగా సామాజికంగా జీవితాలను నాశనం చేస్తుందని అన్నారు.ఆన్లైన్ బెట్టింగ్ యాప్ పట్ల జాగ్రత్తగా ఉండాలని, బెట్టింగ్ల వల్ల కుటుంబాలు చిన్న భిన్నం అవుతాయన్నారు.శ్రమించకుండా వచ్చే నగదు వెనక అనేక నష్టాలు దాగి ఉండడంతో పాటు కేసుల్లో నిందితులుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. యువత విద్యార్థులు బెట్టింగ్ జోలికి వెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలని కోరారు. మండల వ్యాప్తంగా బెట్టింగ్లపై నిఘా ఏర్పటు చేయడం జరిగిందని కావున పిల్లలపై తల్లిదండ్రులు కూడా ప్రత్యేకంగా ఉంచాలని అన్నారు.బెట్టింగు కార్యకలాపాలు జరిగినట్లయితే వెంటనే డయల్ 100 కు కాల్ చేసి తెలుపాలని అన్నారు.

# వివోఏల ముందస్తు అరెస్ట్



**చిలప్ చేడ్/మార్చి/జనంసాక్షి :** మండల కేంద్రంలోని ఐకెపి వివోఏలను మంగళవారం నాడు ఏఎస్ఐ మిస్పోద్దిన్ ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వివోఏ లు మాట్లాడుతు. సర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని.రాష్ట్ర ప్రభుత్వ హామీ ప్రకారం వివోఏలకు 20 వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని వారికీ 20 లక్షల బీమా సౌకర్యం ఆరోగ్య భీమా సౌకర్యం కల్పిస్తూ బకాయి పడిన శ్రీనిధి ఇన్సెంటివ్ ఇవ్వాలి. అలాగే వేతనాలు ప్రతినెల వ్యక్తిగత ఖాతాకి బదలాయించాలని. ప్రభుత్వ జీవో ప్రకారం గ్రామ సంఘం నుంచి 3000 రూపాయలు ఇప్పించాలి ప్రతి గ్రామ సంఘానికి ట్యాబ్ , నెట్ వర్క్ సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేశారు.ఈ డిమాండ్ సాధన కోసం సర్ఫ్ ఆఫీస్ హైదరాబాద్ ముట్టడికి, బయలుదేరిన వివోఏలు. ప్రస్తుతం ఇస్తున్నటువంటి 5000 వేతనం సరిపోవడంలేదని వారు వివరించారు. ప్రభుత్వం మా వివోఏ లను 5000 రూపాయల జీతం ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకుంటుంది తెలియజేశారు. డిమాండ్ సాధన కోసం హైదరాబాద్ బయలుదేరిన మమ్ములను ముందస్తు అరెస్టు చేయడం బాధాకరమని తెలియజేశారు. ఈకార్యక్రమంలో చిలప్ చేడ్. మండల్ అధ్యక్షులు వీరమని,ఫైజాబాద్. కార్యదర్శి భాగ్యమ్మ, గౌతపూర్. కోశాధికా సరిత ,చండూర్.డైరటర్స్ మాధవి, శీలం పల్లి,రేణుక, చిట్కుల్. మమత, రమణి, తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు అండగా ఉంటాం : పట్టణ గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ



**సంగారెడ్డి ప్రతినిధి,మార్చి 25( జనం సాక్షి ) :** నాయి బ్రాహ్మణులకు ఆపదలో అండగా ఉంటామని సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణ పరిధిలోని కింది బజార్ కు చెందిన మంగలి నాగరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించాడన్నారు. నాగరాజు కుటుంబం దీనస్థితిని చూసి అతని కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన మంగలి నాగరాజ్ కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయాన్ని సంఘం సభ్యుల చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు. ఇటీవల సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన కమిటీ ఏర్పడిందని, సంఘంలోని పేద కుటుంబంలో దురదృష్టవశాత్తు మృతి చెందిన వారి అంత్యక్రియల ఖర్చులకు రూ. 5 వేల సంఘం తరపున అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ముఖ్య సలహాదారులు పెంటయ్య, ఉపాధ్యక్షులు రంజోల్ ప్రభు, ఉప కోశాధికారి స్వాగత్ ప్రభు, యూత్ ప్రెసిడెంట్ చరణ్, యూత్ ప్రధాన కార్యదర్శి రాము, ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మండలవ్యాప్తంగా వివోఏల ముందస్తు అరెస్టు

**నార్సింగి జనం సాక్షి :** మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా వివోఏ లను పోలీసులు మంగళవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వెలుగు ప్రాజెక్ట్ లో విధులు నిర్వహిస్తున్న వివోఏలు మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో తెల్లవారుజామునుండే వివోఏలను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా రామచంద్రం యాదవ్, సునీత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సమస్యల కోసం పోరాటం చేస్తున్న వారిని అక్రమ అరెస్టులు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని




వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధు, బాబు, రామచంద్రం యాదవ్, సత్తయ్య, లావణ్య, శ్యామల, లావణ్య, మంగ, సునత, లక్ష్మీనరసింహ, విశాలాక్ష్మి, శివలక్ష్మి, రాణి తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీలకు రంజాన్ కిట్ల పంపిణీ

**సదాశివపేట మార్చి 25(జనం సాక్షి) :** మండల పరిధి వెల్టూరు గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా మైనారిటీ లకు సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి రంజాన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ పండుగ ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని, రంజాన్ పండుగకు ముస్లింలకు తన వంతు సహాయంగా, తన సొంత డబ్బులతో రంజాన్ కిట్లను పంపిణీ చేయడం చాలా సంతోషకరమన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో, అల్లాపై ఉండే తమ యొక్క భక్తి శ్రద్ధలను చూపుతారని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు షబ్బీర్, నైజాం, చోటు బిఆర్ఎస్ నాయకులు సత్యం, రవి, సుందర్, పాండు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.




# న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

**పాపన్నపేట,మార్చి 25(జనంసాక్షి):** శ్రమకు తగ్గ వేతనం లేదని ఆశా కార్యాకర్తలు వాపోయారు. పాపన్నపేట మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మెదక్–బొడ్మట్ పల్లి రహదారి పై ఆశ కార్యకర్తలు మంగళవారం ధర్నా చేశారు. ప్రభుత్వం తమకి రూ. 18 వేల వేతనం నిర్ణయించి అమలు చేయాలని కోరారు. ఏఎన్ఎం శిక్షణ పూర్తయిన వారికి ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులు గా ఆశ లను గుర్తించాలని అన్నారు. 18 న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఇందులో భాగంగా ఆశా కార్యకర్తలు సుమలత,సునీత, శోభ,దుర్గ, సుశీల,వాణి,నవనీత,సక్కు బాయి,దివ్య,భాగ్యలక్ష్మి,కవిత,సబితా,శోభ తదితరులు ఉన్నారు.

# ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులు సరైంది కాదు

## ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించండి

## మునిపల్లిలో ఆశ వర్కర్ల ఆందోళన



**మునిపల్లి మార్చి 25( జనం సాక్షి) :** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం కోసం చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా పోలీసులు ఆశాలను అక్రమ అరెస్టులు సరైంది కాదని సిఐటియు నాయకులు రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన మునిపల్లి లో ఆశా వర్కర్లు ఆందోళనకు దిగారు. మండల కార్యాలయం ముందు బైఠాయించారు. రోడ్డుపై ప్లే కార్డ్ తో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఎన్నోసార్లు ఆందోళన చేసిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. దీంతో మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తే పోలీసులను పెట్టి అక్రమ అరెస్టులు చేయించి సమస్యను పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశ వర్కర్ల పట్ల మొండి వైఖరి ప్రదర్శించడం భావ్యం కాదన్నారు. వెంటనే ప్రభుత్వం వారికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల నాయకురాలు, సంగీత , పద్మ ,సునీత, పావని, మంజుల, రాణి, జరినమ్మ, లలిత, రోషమ్మ, పుణ్యమ్మ ,జయసుధ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# 27న శ్రీపాండురంగ ఆలయ వార్షికోత్సవం



**రాయికోడు మార్చి 25 (జనం సాక్షి) :** మండలకేంద్రమైన రాయికోడ్ లోని శ్రీ రుక్మిణి పాండురంగ విఠలేశ్వర ఆలయ 14వ వార్షికోత్సవంను ఈనెల 27వ తేదీ గురువారం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 26వ తేదీ బుధవారం ఆలయ సన్నిధిలో భజన కార్యక్రమం నిర్వహించి,27వ తేదీ గురువారం ఉదయం 6.00 గంటలకు శ్రీరుక్మిణి పాండురంగడికి అభిషేకం,అలంకరణ అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహలతో నిండు కలశాలతో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించి,ఆలయంలో మహా హారతి చేసి తీర్థప్రసాదాల వితరణ, మహా అన్నదానం చేయడం జరుగుతుందని తెలిపారు. వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



# ప్రశాంతమైన వాతావరణంలో చదివితేనే మెరుగైన ఫలితాలు

## న్యాల్ కల్ కేజీబీవీ అభ్యున్నతికి మహీంద్రా అండ్ మహీంద్రా చొరవ

## రూ:35 లక్షలతో గురుకులంలో సౌకర్యాల ఏర్పాటు : జహీరాబాద్ మహీంద్రా ప్లాంట్ ప్రధాన అధికారి వీఎస్ రామ్



**న్యాల్‌కల్, మార్చ్ 25, (జనం సాక్షి) :** ప్రభుత్వ బడులు, గురుకులాల్లో ప్రశాంతమైన వాతావరణం, కనీస సౌకర్యాలు మెరుగ్గా ఉంటేనే విద్యార్థులు ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలు సాధిస్తారని, అందుకు అనుగుణంగానే పేద విద్యార్థులు చదువుకునె ప్రభుత్వ విద్యా సంస్థల్లో కనీస సౌకర్యాల ఏర్పాటుకు మహీంద్రా అండ్ మహీంద్రా కర్మాగార యాజమాన్యం దృష్టి సారించిందని జహీరాబాద్ మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమ ప్రధాన ప్లాంట్ అధికారి వివస్ రామ్ పేర్కొన్నారు. మంగళవారం న్యాల్ కల్ లోని శ్రీ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన సీఎంఆర్ (కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పరిశ్రమ ప్రధాన మార్కెటింగ్ అధికారి ఎం.సునీల్, డాక్టర్ వినోద్, ప్రశాంత్ గాల, మండల విద్యాధికారి మారుతి రాథోడ్ లు శ్రీ సరస్వతీ మాత చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేసి, జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా.. వివస్ రామ్, ఎం.సునీల్, డాక్టర్ వినోద్ లు విద్యార్థినీలకు మార్గదర్శనం చేస్తూ.. జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాధికారి, జిల్లా కార్మిక అధికారుల చొరవతో న్యాల్ కల్ లోని శ్రీ కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో పలు సౌకర్యాలను ఏర్పాటు చేసేందుకు జహీరాబాద్ మహీంద్రా అండ్ మహీంద్రా పరిశ్రమ సిఎస్ఆర్ నిధులు రూ:35 లక్షలతో గురుకుల భవనానికి రంగులు వేయడం, సౌచలయాల (మరుగు దొడ్లు) నిర్మాణం, మినరల్ వాటర్ ప్లాంట్, ఇతరత్రా అవసరాల కోసం నీటి సౌకర్యం, విద్యుత్ మరమ్మత్తులు, తదితర పనులను చేపట్టడం జరిగిందన్నారు. ప్రవేట్ విద్యాసంస్థలకు దీటుగా గురుకుల విద్యార్థినీలు ఎదగాలన్నారు. ప్రతి విద్యార్థిని వద్ద దాగివున్న ప్రతిభను ఉపాధ్యాయ సిబ్బంది గుర్తించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని, ప్రతిభ చాటిన విద్యార్థినీలకు మరింతగా ప్రోత్సకాహాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, పాఠశాల ప్రత్యేక అధికారి సంగీత, కర్మాగారం సిబ్బంది వెంకట రమణ, రవిశంకర్, సూర్యం, అవినాష్, సునీల్, అరుణ్, జితేందర్, గురుకుల పాఠశాల పదే సిబ్బంది పాల్గొన్నారు.

